# తిరుపతి జిల్లాలో

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి ఘనంగా



మనప్రజాప్రతినిధి //తిరుపతి జిల్లా:తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం చెందిన శెట్టిపల్లి ఉమ్మడి పంచాయతీలులో రణధీరపురం 16వ లైన్ వద్ద వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యి మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు వైయస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి నాయకులు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అక్కడకు విచ్చేసినటువంటి కార్యకర్తలు ప్రజలు ఆయన చేసిన సేవలు గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలమంద మునికృష్ణ. బీసీ సెల్ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్. జి. శివ శంకర్ రాజు డివిజన్ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు. పి. నారాయణ రెడ్డి ,ఇంచార్జ్ వైఎస్ఆర్సిపి న్యూ మంగళం. పీ.ఎం. లక్ష్మినారాయణ గ్రీవెన్స్ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు, మల్లె మొగ్గల ఉపసర్పంచ్ రణధీరపురం,బైరెడ్డి రమేష్ మంగళం ఉపసర్పంచ్ ,ఎస్ రజాక్ వైఎస్ఆర్సిపి రణధీరపురం అధ్యక్షులు ,ఎస్ మహమ్మద్ ఖాసిం సప్తగిరి కాలనీ అధ్యక్షులు,మొదలియార్ రమేష్ తిరుమల నగర్ అధ్యక్షులు ,సుధా యాదవ్ చంద్రగిరి నియోజకవర్గ పబ్లిసిటీ సెల్ అధ్యక్షుడు ,పి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్సిపి మంగల,అధ్యక్షులు ,రాంబాబు మంగళం సర్పంచ్,శ్రావణ్ ఎంపిటిసి తిరుమల నగర్,సతీష్ వార్డ్ మెంబర్, సిద్దయ్య మండల వైఎస్ఆర్సిపి ఎస్సీ అధ్యక్షులు ,జి బాబు వార్డు సభ్యుడు మంగళం,మురళి భాస్కర్,దయాకర్ వైఎస్ఆర్సిపి యువత కార్యదర్శి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సమ్మెను జయప్రదం చేయండి




-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :జనగాం నియోజకవర్గం కొమురవెల్లి పట్టణ కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఈనెల తొమ్మిదో తేదీ న జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున కొమరవెల్లి శాఖ సమావేశం సార్ల నరసింహులు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అతి తక్కువ సీట్లతో మూడోసారి అధికారులకు వచ్చిన మోడీ ప్రభుత్వం అనేక సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను భారత రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను కాలరాస్తూ బడా కార్పొరేట్ సంస్థలైన ఆదాని అంబానీలకు అధిక లాభాలు సమకూర్చే విధంగా ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులకు ప్రమాదంగా ఉన్నటువంటి ఈ యొక్క లేబర్ కోడ్లను తీసుకువచ్చి తిరిగి పది గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారని, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని వేలాది పరిశ్రమలు మూతబడి లక్షలాది కార్మికులు నడిరోడ్డున పడ్డారని, సంఘం పెట్టుకునే హక్కు ,సమ్మె చేసే హక్కు లేకుండా రానున్న కాలంలో కార్మికులను ఉక్కుపాదంతో మోపే చట్టాలను తీసుకొచ్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టే కార్యక్రమం మోడీ చేస్తున్నాడని ఆయన అన్నారు సిఐటియు మరియు కార్మిక సంఘాల పోరాట ఫలితంగా అనేక హక్కులు సాధించుకున్నామని ఆ హక్కులను నిర్వీర్యం చేస్తున్న నరేంద్ర మోడీ విధానాలకు నిరసనగా ఈ నెల తొమ్మిది న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యావత్ కార్మిక వర్గం మోదీ ప్రభుత్వం ఆలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక కార్మిక కర్షక రైతన్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కార్యదర్శి తాడూరు రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, శాఖా కార్యదర్శులు సార్ల యాదయ్య, ఆరుట్ల రవీందర్,మేకల కృపాకర్, జ్యోతి,లింగంపల్లి మల్లయ్య,గూడెం ఎల్లయ్య,పుట్ట అంజయ్య,గాంధారి శ్రవణాచారి,తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిలో

## వైయస్ రాజశేఖర్ రెడ్డి, జయంతి వేడుకలు



ప్రజాప్రతినిధి //శ్రీకాళహస్తి నియోజకవర్గం :శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 జయంతి వేడుకలును శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా శ్రీకాళహస్తి వైయస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ కలిసి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నాం ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు భౌతికంగా దూరమైన ఆయన ఏ విధమైన ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు మనందరికీ కూడా తెలుసు. ప్రతి నిరుపేదిక ఉండడానికి ఇల్లు, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం, రైతులకు ఉచిత కరెంటు, అదేవిధంగా విద్యార్థులకు చదువుకునే దానికి ఫీజు రీయింబర్స్, మహిళలకు వడ్డీ లేని రుణాలు, పథకాలన్నీటిని కూడా ప్రవేశపెట్టారు అదేవిధంగా ప్రతి పేదవాడికి కూడా అందుబాటు 108 అంబులెన్స్ కూడా అందుబాటులో తీసుకొచ్చారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పెద్ది పేదవాడి మనస చిరస్థాయిగా నిలిచిపోయినారు. అదేవిధంగా ముస్లింలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నాను. అటువంటి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నిర్వహిస్తామని తెలియజేశారు. అదేవిధంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా అనేక పథకాలను నవరత్నాలు ద్వార పథకాలను తీసుకొచ్చి.అనేకమంది లబ్ధిదారులకు అందించినారు. ఈ రాజకీయాల్లో గెలుపు ఓటమి అనేది శాశ్వతం కాదు ఏదో కారణాలు అయ్యుండొచ్చు కానీ ఓటమిపాలైనా కూడా వైయస్సార్సీపి కార్యకర్తల్లో నాయకులు కానీ ధైర్యం ఎక్కడ కూడా కోల్పోలేదని ప్రతి పార్టీ యొక్క కార్యక్రమాలలో అనునిత్యం పాల్గొంటున్నారు అంటే ఒకే ఒక్క ధైర్యం అది డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు వైయస్సార్సీపి నాయకులకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పగడాల రాజు, షేక్ సిరాజ్ బాషా,పఠాన్ ఫరీద్,శివ యాదవ్,శ్రీవారి సురేష్,కంటా ఉదయ్ కుమార్ ,గోర,బాలిశెట్టి చంద్రశేఖర్, సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్,డాక్టర్ శంకర్,కొల్లూరు హరినాథ్ నాయుడు, ముగరాల గణేష్,చలా జయరామయ్య, పెరుమాళ్ చౌదరి, వేలూరు రమేష్, వల్లం గోపి, పెరుమాళ్ రెడ్డి, పసల సురేష్, సుధాకర్, రాజేంద్ర,ఆర్కాడ్ శంకర్,పులి రామచంద్ర, ఆరిఫ్, రాజా ముదిరాజ్, మాభాష, బాబు ,మల్లెంభాకం మునికృష్ణారెడ్డి, జూమ్లేష,జయ కృష్ణ రెడ్డి,వీరేంద్ర,జగదీశ్వరయ్య, సుదర్శన్ రావు,గున్నయ్య, మునిరత్నం,ముని రాజా, సుబ్రమణ్యం,వీరాస్వామి,విజయ్ కుమార్ రెడ్డి,సునీత సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ శాసనసభ్యుడికి సవాల్

## జలకర మురళి రాయల్



-మాజీ శాసనసభ్యుడికి.... సవాల్ విసిరిన అన్నమయ్య జిల్లా జనసేన పార్టీ నాయకులు జలకర మురళి రాయల్....

మనప్రజాప్రతినిధి//అన్నమయ్య జిల్లా :రైల్వే కోడూరు మా జనసేన ఎర్రీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ విమర్శించే స్థాయి కొరమట్ల శ్రీనివాసులు కు లేదు జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు జిలకర మురళి రాయల్.రైల్వే కోడూరు నియోజకవర్గ పెనగలూరు మండల నాయకుడిగా మీకు ఒకటే తెలియజేస్తున్న సోదర ఒక పేదింటి కుటుంబం నుంచి వచ్చి ఈరోజు 20 సంవత్సరాలు నువ్వు పరి పాలించిన రైల్వేకోడూరు ని ఒక నిరుపేద బిడ్డ వచ్చి రెండు నెలలలో నీ 20 ఏళ్ల రాజకీచరిత్ర ను నెల మట్టం చేసిన ఘనత నీకు కనిపించలేదా మాజీ శాసనసభ్యుడు కొరముట్ల శ్రీనివాసులు కనిపించలేదా ఇకపోతే కోరముట్ల శ్రీనివాసులు మిమ్మల్ని రెండు మాటలు అడగ ధలుచుకొన్న ఎక్కువ అడగదలచుకోలేదు మా పెనగలూరు మండలంలో అది మీరు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఏమీ అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయగలవా అని నిన్ను డిమాండ్ చేస్తున్న మా పెనగలూరు మండలంలో నీవు ఏమీ అభివృద్ధి చేయగలిగినావో చేశావో మీరు చెప్పుకోగలరా చెప్పుకునే స్థాయి ఏ పంచాయతీలో ఏం చేశారో ఉందా? అలా మీరు బహిరంగ మీరు చెప్పగలుగుతారా అని నిలదిస్తూ పెనగాలూరు మండలం లో మీ ఇరవై ఏళ్ల పాలనలో ఎంత బుకబ్జా జరిగిందా ఎవరెవరు ఎంత దాసుకో దోసుకోసుకొన్నారా మీకు తెలియదా సోదర శ్రీను మీరు శ్యాసన సభ్యుడిగా రైల్వే కోడూరురికి కాక మునుపు మా పెనగలూరు మండలంలో ఎంత భూమి కాలిగ ఉన్నింది మీరు వచిన ఇరవై సంవత్సరాలలో ఎంత ప్రభుత్వ భూములు ఎవరెవరు పై ఆన్ లైన్ ఎంత చేపించుకొన్నారో మీరు బయట పెట్ట గలవా అని డిమాండ్ చేస్తున్న శ్రీనివాసులు మీకు మా నాయకుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు ఒక నిరుపేద బిడ్డను ఎమ్మెల్యే గా పెడితే కంటికి కనిపించకుండా పోయిన చరిత్ర నీది అలాంటి వ్యక్తివి ఈరోజు మా జనసేన పార్టీ శాసనసభ్యలు అయినటివంటి మా సోదర సామానులు అరవ శ్రీధర్ కూడా విమర్శించే స్థాయి నీకుందా? ఒకసారి నువ్వు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిందిగా నిన్ను కోరుకున్న సోదరా ఇకపోతే అభివృద్ధి గురించి మాట్లాడుతున్నాను 20 ఏళ్ల నీ చరిత్రలో రైల్వే కోడూరు నియోజకవర్గంలో రైల్వేకోడూరు పట్టణంలో ఎత్తుకుందాం కనీసం బైపాస్ రోడ్డు ఉందా ? నువ్వు ఎక్కడ ఏం అభివృద్ధి చేసిందే నువ్వు నిరూపించుకోగలవా ఇకపోతే నీ సొంత గ్రామానికి నీవు ఏం చేశావు అని నిరూపించుకోగలవా ? నువ్వు కూడా మా శాసనసభ్యుడు మా జనసేన పార్టీ ఎమ్మెల్యే " అరవ శ్రీధర్ గురించి మాట్లాడే స్థాయి నీకు ఉందా అని చెప్పి ఒక్కసారి నీకు గుర్తు చేస్తున్న సోదరా కొరముట్ల శ్రీను మా పెనగలూరు కట్ట చెరువు కట్ట తెగిపోతే దాన్ని మీ హయాంలో కనీసం దాన్ని మరమ్మత్తులు చేసుకోలేనటువంటి పరిస్థితి నీది సోదరా నువ్వు కూడా ఈరోజు మా నాయకుడు మా శాసనసభ్యుడు గురించి మాట్లాడే స్థాయి నువ్వు మర్చిపోయావేమో కొంచెం ఎమన్నా ఆరోగ్యం దెబ్బతినిందేమో కొంచెం చూపించుకో సోదరా ఇకపోతే రెండు మాటలు చెప్పావు అరవ శ్రీధర్ ఎమ్మెల్యే %శ్రీ%ఎవరో తెలియలేదు ఆరు మంద లేక ఎనిమిది మంది ఎమ్మెల్యేలు రైల్వే కోడూరు కి అని మాట్లాడవు మా పెద్దలు ముక్కా రూపానందరెడ్డి కుటుంబం గురించి మాట్లాడే స్థాయి నీకు ఉందా సోదరా ఒకసారి ఆత్మ విమర్శ చేసుకో సోదరా ఒకప్పుడు ఆయన రాజకీయ బిక్ష పెడితే గెలిచినటువంటి వ్యక్తి నువ్వు కూడా మా రూపానంద రెడ్డి కుటుంబాన్ని మాట్లాడే వ్యక్తివా అని నిన్ను గట్టిగా నీలదిస్తున్న శ్రీనివాసులు ఆ మహానుభావుడు ట్రస్ట్ ద్వారా కొన్ని వందలాది వేలాది కుటుంబాలకు ఈరోజు తుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి గానీ వారి సతీమణి వరలక్ష్మి అక్క గాని వారి కుటుంబ సభ్యులు గానీ ఎంతో చక్కగా నియోజవర్గంలో ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ రైల్వే కోడూరు ప్రజలను ఆదుకుంటున్నారు సంక్షేమ కార్యక్రమాలు ఒక ప్రభుత్వం తరఫునే కాకుండా వాళ్ళ ట్రస్టు ద్వారా కూడా ఎంత చక్కగా చేస్తున్నారో మీరు ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకుని ఒకసారి రైల్వే కోడూరు ప్రజలను అడిగి కనుక్కోండి సోదర శ్రీనివాసులు లేక పోతే మీరు నిద్రపోయి లేచి మీ ఫ్యాన్ దిక్కు చూసుకొని ఆ ఫ్యాన్ మీకేమైనా రాజకీయ బిక్ష పెడుతుందో లేదో చూసుకో సోదరా శ్రీను వాసులు ముక్కా రూపానంద రెడ్డి కుటుంబాన్ని గురించి మాట్లాడే స్థాయి నీది కాదు సోదరా దయచేసి మా శాసనసభ్యుడు అరవ శ్రీధర్ పైన మాట్లాడినటువంటి మాటలను నువ్వు తక్షణమే వెనక్కి తీసుకోవాలని చెప్పి రైల్వే కోడూరు నియోజకవర్గ బలిజ సంగం అందరి తరపున డిమాండ్ చేస్తున్నాను ఇది మంచి పద్ధతి కాదు సోదరా నువ్వు 20 సంవత్సరాలు చేయలేనటువంటి అభివృద్ధిని మా అరవ శ్రీధర్ ఒక్క సంవత్సరంలో ప్రజల మనసులోకి దూసుకెళ్లి ఎప్పటికప్పుడు ఎక్కడికి అక్కడ సంక్షేమ ఫలాలు అన్నీ కూడా మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే విధంగా ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ వారి ఇరువురి నేతృత్వంలో ఎక్కడ కూడా వారి బాట తప్పకుండా రైల్వే కోడూరు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ అభివృద్ధిని అభివృద్ధి అంటే ఏంది అభివృద్ధి అంటే ఎలా ఉంటాది అనేది 27 ఏళ్ల యువకుడు పేద ఇంటి కుటుంబం నుంచి వచ్చినటువంటి బిడ్డ మా అరవ శ్రీధర్ చేసి చూపిస్తున్నాడంటే రైల్వేకోడూరులో మీలాంటి వ్యక్తులు ఒకసారి కళ్ళు ఎత్తి చూస్తే గాని మీకు అభివృద్ధి అంటే అర్థం కావడం లేదు సోదర దయచేసి రైల్వే కోడూరు మాజీ శాసనసభ్యుడు కొరముట్ల శ్రీను రైల్వే కోడూరు నియోజక వర్గ బలిజ సామజిక వర్గం అందరి తరపున మీకు ఒకటే డిమాండ్ చేస్తున్నాం ఇంకొకసారి దయచేసి మీరు మా ఎమ్మెల్యే గురించి మాట్లాడబోయే ముందు అభివృద్ధి గురించి చర్చిద్దాం శ్రీనివాసులు తరువాత మాట్లాడుకుందం సోదర దయచేసి మీరు నిన్న మాట్లాడినటువంటి మాటలు వెనక్కు తీసుకుకొని తక్షణమే క్షమాపణ చెప్పాలని మరొక్కసారి మీకు తెలియజేస్తు ముక్కుని వేలు వేసుకోవాల్సిందిగా మిమ్మల్ని కోరుకుంటూ గల్ఫ్ కాపు బలిజల అధ్యక్షుడు జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు మీ జిలకర మురళి రాయల్....

# వైఎస్సార్ జన్మదిన వేడుకలు

సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సత్తుపల్లి మున్సిపాలిటీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ నేత కమల్ పాషా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు





చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద ప్రారంభించి మున్సిపల్ కార్మికులతో పాటు కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొని మున్సిపల్ కార్మికుల సమస్యలు తెలుసుకొని వారికి ఎప్పుడూ అండదండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.